W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

27-4-2025





07

వేడుకగా యస్‌బిఐటి వార్షికోత్సవం




06

## భారత్ సమ్మిట్‌లో భద్రాద్రి కొత్తగూడెం మహిళా ఉత్పత్తులకు విశేష ఆదరణ

### శిల్పారామంలో ప్రత్యేకమైన ప్రదర్శన స్టాళ్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఆదేశానుసారం, శనివారం హైదరాబాద్ శిల్పారామంలో జరుగుతున్న భారత్ సమ్మిట్ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళల ఉత్పత్తులకు ప్రత్యేకంగా స్టాళ్లు ఏర్పాటు చేశారు. గతంలో, కలెక్టర్ ఆలోచన మేరకు, మార్చి 9న హైదరాబాద్ మాదాపూర్‌లోని నాలెడ్జి సిటీలో నిర్వహించిన "రన్ ఫర్ హర్" కార్యక్రమంలో కూడా జిల్లా మహిళలు పాల్గొని తమ ఉత్పత్తులను ప్రదర్శించి విశేష ఆదరణ పొందిన విషయం తెలిసిందే.



05

## సంక్షేమ పథకాలను అమలుపరచాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, భూభారతి చట్టాలను సమర్ధవంతంగా అమలు పరచాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎంపిక, రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన, భూభారతి చట్టం, జలసంచై జన్ భాగి దారి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతలు మరియు ఫాం పాండ్స్ నిర్మాణం మరియు త్రాగునీటి సమస్యల పరిష్కారం పై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.



# ఏసీబీ దాడులతో హైటెన్షన్

### కాళేశ్వరంలో తీగ లాగితే.. కొత్తగూడెంలో కదిలింది

- ఈఎన్సీ హరిరాం బంధువుల ఇళ్లపై భారీ సోదాలు
- లక్ష్మీదేవిపల్లి మండలం ఎదురుగడ్డ గ్రామంలో సోదాలు
- గ్రామంలో ఉద్రిక్తత.. పోలీసుల ఆంక్షలు



04

ఖమ్మం, మహా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరోసారి అవినీతి ఆరోపణలతో దద్దరిల్లుతోంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో కీలక పాత్ర పోషించిన మాజీ ఈఎన్సీ హరిరాం బంధువుల ఇళ్లపై ఏసీబీ అధికారులు ముమ్మరంగా దాడులు జరిపారు. ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలతో ప్రారంభమైన ఈ తనిఖీలు, భారీ మొత్తంలో నగదు, స్థిరాస్తుల రికార్డులు స్వాధీనం కావడంతో మరింత ఉత్కంఠ రేపాయి. ఎదురుగడ్డ గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, ప్రభుత్వ యంత్రాంగం అవినీతి నిర్మూలన దిశగా బలమైన సందేశం పంపించే యత్నంగా ఈ దాడులు భావించబడుతున్నాయి.

